


గురుకులాల్లో ఖాళీల భర్తీకి 20న పరీక్ష

నెల్లిమర్ల: ఉమ్మడి జిల్లాలోని బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి మిగిలి ఉన్న సీట్ల భర్తీ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని గురుకులాల జిల్లా కన్వీనర్ సీహెచ్ రమామోహిని బుధవారం తెలిపారు. బాలికల పాఠశాలలు నెల్లిమర్ల, గంట్యాడ, జమ్మాదేవిపేట, సాలూరు, పార్వతీపురం, బాలుర పాఠశాలలు నెల్లిమర్ల, జమ్ము నారాయణపురం, కోరప కొత్తవలస, కారాడ, కురుపాంలో ఉన్నాయని తెలిపారు. 15వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశ పరీక్ష 20న జరుగుతుందని, అదనపు వివరాలు ఆయా పాఠశాలల్లోని నోటీస్ బోర్డులో పెడతారని పేర్కొన్నారు.



30 ఏళ్ల తర్వాత మళ్లీ

- ఉమ్మడి జిల్లా క్లీన్‌స్వీప్ పునరావృతం
- వైసీపీని చిత్తుగా ఓడించిన ఓటర్లు
- మెజారిటీలతో రికార్డులు



(విజయనగరం/ పార్వతీపురం-ఆంధ్రజ్యోతి)

ఉమ్మడి జిల్లా ఏకపక్షంగా ఓటర్లు ఆధిక్యాన్ని కనబర్చిన తీరు 1994 తర్వాత ఇప్పుడే జరిగింది. నాటి ఎన్నికల్లో ఎన్‌టీఆర్ ప్రభంజనంలో జిల్లాలోని టీడీపీ అభ్యర్థులు మొత్తం విజయఢంకా మోగించి అసెంబ్లీలో అడుగుపెట్టారు. మళ్లీ ఇదే స్థాయిలో జిల్లా మొత్తాన్ని టీడీపీ కూటమి కైవసం చేసుకుంది. అయితే అప్పట్లో ఉమ్మడి జిల్లాలో 12 అసెంబ్లీ స్థానాలుండేవి. నియోజకవర్గాల పునర్విభజన, జిల్లా పునర్విభజన తరువాత ఏడు అసెంబ్లీ స్థానాలకు జిల్లా తగ్గింది. అప్పట్లో ఉన్న 12 అసెంబ్లీ సానాల్లో నాగూరు నియోజకవర్గం నుంచి నిమ్మక జయరాజు, పార్వతీపురం యర్రా కృష్ణమూర్తి, సాలూరు ఆర్‌పీ భంజ్‌దేవ్, బొబ్బిలి శంబంగి వెంకటచినప్పలనాయుడు, తెర్లాం తెంటు జయప్రకాష్, చీపురుపల్లి గద్దె బాబూరావు, గజపతినగరం పడాల అరుణ, విజయగనరం పూసపాటి అశోక్ గజపతిరాజు, సతివాడ నుంచి పొట్నూరు సూర్యనారాయణ, భోగాపురం నుంచి పతివాడ నారాయణ స్వామినా యుడు, ఉత్తరాపల్లి కోళ్ల అప్పలనాయుడు, ఎస్‌.కోట ఎల్‌బీ దుక్క ఇలా జిల్లా అంతటా టీడీపీ ప్రభంజనం సృష్టించింది. తాజాగా జరిగిన ఎన్నికల్లో విజయగనరం నుంచి అదితి గజపతిరాజు, నెల్లిమర్ల లోకం నాగమాధవి(జనసేన), చీపురుపల్లి కిమిడి కళా వెంకట్రావు, రాజాం కోండ్రు మురళీమోహన్, బొబ్బిలి ఆర్‌వీఎస్‌కేకే రంగారావు(బేబీనాయన), గజపతినగరం కొండపల్లి శ్రీనివాస్, ఎస్‌.కోట కోళ్ల లలితకుమారిలు గెలుపొందారు. అలాగే ఉమ్మడి జిల్లా పరిధిలో కురుపాం తోయక జగదీశ్వరి, పార్వతీపురం విజయచంద్ర, సాలూరులో గుమ్మిడి సంధ్యారాణి విజయం సాధించారు.

నిరంకుశత్వమే కారణం..

రాష్ట్రంలో నిరంకుశ పాలనకు ప్రజలు చెక్ పెట్టారు. ప్రజల స్వేచ్ఛను హరించిన వైసీపీ పాలకులను చిత్తుగా ఓడించారు. స్థానిక సంస్థలను, అన్ని వ్యవస్థలను తన గుప్పిట్లో పెట్టుకుని అణచివేతకు గురిచేసిన జగన్ పాలనపై పూర్తిగా విసుగు చెంది తిరిగి బటన్ నొక్కారు. ఒకరికొకరు చెప్పకుండానే నేర్పుగా జిల్లాను దోచేస్తున్న నాయకులకు ఓటుతో గుణపాఠం చెప్పారు. ఐదేళ్లలో నిరంకుశ పాలనను ప్రజలు ఎదుర్కొన్న ప్రతి ఫలమే ఈ ప్రభంజనం అంటూ రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

ప్రజాధనం పంచి.. దోపిడీ చేసి

ప్రజా ధనంతో విచ్చలవిడిగా సంక్షేమ పథకాల పంపకాలు, అప్పులు తెచ్చి కొంత పంచి మిగతాది మింగేసిన పరిస్థితిపై అనేక విమర్శలు వినిపించాయి. కార్యనిర్వాహక విభాగంలోని అన్ని శాఖలను సొంత జాగీరుగా మార్చేశారు. రెవెన్యూ ద్వారా భూములను లాక్కొని, ఆర్థిక విభాగాన్ని నచ్చినట్టు నిర్వహించి, పోలీసు శాఖతో ప్రతి ఒక్కరిపై కక్ష సాధింపులకు దిగారు. కేసులు పెట్టి భయాందోళన సృష్టించారు. మద్యం షాపులను ప్రభుత్వపరం చేసి ఏకంగా సొంత మనుషుల ద్వారా కంపెనీలు స్థాపించి జె బ్రాండ్ లిక్కర్ అమ్మకాలకు తెగబడ్డారు. 22ఎలో ఉన్న నిషేధిత భూములను దోపిడీ చేశారు. డీ పట్టాలు, అసైన్డ్ భూముల కుంభకోణాలతో రాష్ట్రాన్ని అట్టుడికించారు. దీనిపై ప్రజల్లో వచ్చిన వ్యతిరేకత టీడీపీకి కలిసి వచ్చింది. ఓట్లు చీలిపోకుండా జనసేన, బీజేపీలతో జత కట్టడం కూడా ఒక విధంగా విజయ దుందుభికి కారణంగా పరిశీలకులు భావిస్తున్నారు.



కూటమి అభ్యర్థులు విజయచంద్ర, సంధ్యారాణి, జగదీశ్వరి, జయకృష్ణ

తొలిసారిగా అసెంబ్లీకి..

- అడుగుపెట్టనున్న జిల్లా కూటమి అభ్యర్థులు


పార్వతీపురం, జూన్5 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని పార్వతీపురం, సాలూరు, కురుపాం, పాలకొండ నియోజకవర్గాల కూటమి అభ్యర్థులు తొలిసారిగా అసెంబ్లీలో అడుగుపెట్టనున్నారు. పార్వతీపురం ఎమ్మెల్యేగా ఎన్నికైన టీడీపీ అభ్యర్థి బోనెల విజయచంద్ర గతంలో స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా ఏపీ, తమిళనాడు తదితర రాష్ట్రాల్లో ప్రజలకు సేవలు అందించారు. అయితే తొలిసారిగా ఎన్నికల బరిలో నిలిచిన ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆయన త్వరలో అసెంబ్లీకి వెళ్లనున్నారు. సాలూరు నుంచి పోటీ చేసి గెలిచిన టీడీపీ అభ్యర్థి గుమ్మిడి సంధ్యారాణి గతంలో ఎమ్మెల్సీగా పనిచేశారు. అయితే ఎమ్మెల్యేగా మాత్రం తొలిసారి అసెంబ్లీలో అడుగుపెట్టనున్నారు. గతంలో ఆమె తండ్రి ఎమ్మెల్యేగా పనిచేశారు. కురుపాం టీడీపీ అభ్యర్థి తోయక జగదీశ్వరి, పాలకొండ నుంచి జనసేన పార్టీ అభ్యర్థిగా విజయం సాధించిన నిమ్మక జయకృష్ణ కూడా తొలిసారిగా అసెంబ్లీకి వెళ్లనున్నారు. కాగా జయకృష్ణ తండ్రి గోపాలరావు కొత్తూరు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గతంలో ప్రజలకు సేవలు అందించారు. కురుపాం ఎమ్మెల్యేగా ఎన్నికైన జగదీశ్వరి తాత కూడా ఆ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా సేవలు అందించారు. రాజకీయ ప్రాతినిధ్యం కలిగిన కుటుంబాల నుంచి వచ్చిన సంధ్యారాణి, జయకృష్ణ, జగదీశ్వరి తాజా ఎన్నికల్లో భారీ మెజార్టీతో ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు.

భారీ మెజార్టీ కైవసం..

జిల్లాలో నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పోటీ చేసిన కూటమి అభ్యర్థులు తొలి ప్రయత్నంలోనే భారీ మెజార్టీని దక్కించుకున్నారు. పార్వతీపురం నియోజకవర్గంలో టీడీపీ కూటమి అభ్యర్థి బోనెల విజయచంద్ర 24,414 ఓట్ల మెజార్టీని దక్కించుకున్నారు. ఈవీఎంలలో ఆయనకు 83,905 ఓట్లు వచ్చాయి. కాగా పోస్టల్ బ్యాలెట్లలో 1,917 ఓట్లు లభించాయి. సాలూరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గుమ్మిడి సంధ్యారాణికి 78,872 ఓట్లు వచ్చాయి. పోస్టల్ బ్యాలెట్లలో 1,339 ఓట్లు పోలయ్యాయి. మొత్తంగా ఆమె 13,733 ఓట్ల మెజార్టీని సాధించారు. కురుపాం నియోజకవర్గ టీడీపీ కూటమి అభ్యర్థి తోయక జగదీశ్వరి 23,500 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఇక్కడ ఆమెకు మొత్తంగా 83,355 ఓట్లు వచ్చాయి. పోస్టల్ బ్యాలెట్లలో 2,169 ఓట్లు లభించాయి. పాలకొండ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జనసేన కూటమి అభ్యర్థిగా బరిలో నిలిచిన నిమ్మక జయకృష్ణ 13,291 ఓట్ల మెజార్టీతో విజయబావుటా ఎగురవేశారు. మొత్తంగా ఆయనకు 75,208 ఓట్లు లభించాయి. పోస్టల్ బ్యాలెట్లలో 1,857 ఓట్లు పోలయ్యాయి.

ఇండిపెండెంట్ల కంటే
నోటాకే అధిక ఓట్లు

గరుగుబిల్లి, జూన్ 5 : సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాన పార్టీ అభ్యర్థులతో పాటు ఈ సారి అధికంగా ఇండిపెండెంట్ అభ్యర్థులు బరిలో నిలిచారు. అయితే వారి కంటే నోటాకే అధికంగా ఓట్లు పడ్డాయి. అరకు పార్లమెంటు పరిధిలో 50,205 మంది, పోస్టల్ బ్యాలెట్‌లో 265 మంది, పాలకొండ నియోజకవర్గానికి సంబంధించి 4,260 మంది, కురుపాంలో 4,761 మంది, పార్వతీపురంలో 3,465 మంది, సాలూరులో 5,743 మంది నోటాకే ఓటు వేశారు. మొత్తంగా గత ఎన్నికలతో పోలిస్తే.. ఈ దఫా నోటాకు ఓటు శాతం పెరిగింది.





● చెల్లని పోస్టల్ బ్యాలెట్ ఓట్లు..

ఇదిలా ఉండగా పలు శాఖలకు చెందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు పోస్టల్ బ్యాలెట్‌లో తప్పిదాలు చేయడంతో ఇన్‌వ్యాలీడ్ అయిన సం ఘటనలు నెలకొన్నాయి. కొంతమంది సంతకాలు చేయలేదు. కవరుపై ఒక క్రమ సంఖ్య, లోపల మరో విధంగా నమోదు చేశారు. దీంతో అవి చెల్లుబాటు కాలేదు. కురుపాం నియోజకవర్గం పరిధిలో సుమారు 188కు పైగా, సర్వీస్ ఓట్లుకు సంబంధించి 82 పోస్టల్ బ్యాలెట్ ఓట్లను తిరస్కరించారు. ఇలా ప్రతి నియోజకవర్గంలో 500లకు పైగా తిరస్కరణకు గురయ్యాయి.



పాలకొండలో..

'మన్యం'లో జోరువాన

పాలకొండ/సీతంపేట/సాలూరు రూరల్/పాచిపెంట, జూన్ 5 : జిల్లావ్యాప్తంగా బుధవారం ఉరుములు, మెరుపులు, పిడుగులతో కూడిన భారీ వర్షం కురిసింది. అక్కడక్కడా ఈదురుగాలులు కూడా బీభత్సం సృష్టించాయి. మధ్యాహ్నం వరకూ ఎండ వేడి, ఉక్కపోత అధికంగానే ఉంది. ఆ తర్వాత ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమైంది. అన్నిచోట్లా ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. ఈదురుగాలులకు పాలకొండలోని ఇందిరానగర్‌కాలనీ శివారులో చెట్టుకొమ్మలు విరిగిపోయాయి. 19వ వార్డులో ఇళ్ల ముందు వర్షపు నీరు నిలిచింది. అందులో మురుగునీరు చేరడంతో ప్రజలు రాకపోకలు సాగించలేకపోయారు. సాలూరు, సీతంపేట ఏజెన్సీలోనూ కురిసిన జోరువానకు గెడ్డలు, వాగులు ఉప్పొంగి ప్రవహించాయి. చెరువులు జలకళను సంతరించుకున్నాయి. నూతులు, గ్రావిటీ ప్రోలో వర్షపు నీరు చేరడంతో కొంతవరకు నీటి అవసరాలు తీరుతాయని ఆదివాసీలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నైరుతి రుతుపవనాల వల్ల వర్షాలు కురుస్తుండడంతో మరోవైపు ఖరీఫ్ పనులకు రైతులు సమాయత్తమవుతున్నారు. పాచిపెంటలో బుధవారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి కుమ్మరిగెడ్డ ఉధృతంగా ప్రవహించింది. గెడ్డలో తుప్పలు పేరుకుపోవడంతో సమీప కాలనీలోని ఇళ్లలోకి నీరు చేరింది. దీంతో ఆ ప్రాంతవాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.



వార్త 7లో

'ఎవరు గెలిచినా మీదే గెలుపు'

విజేతల డ్రా

- ఎచ్చెర్లలోని ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో నిర్వహణ
- జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి విరివిగా అందిన కూపన్లు

'ఎవరు గెలిచినా మీదే గెలుపు' కూపన్ల డ్రా తీస్తున్న బ్రాంచి మేనేజర్ సోమశంకరరావు



విధ్వంసానికి చరమగీతం

- వైసీపీ సర్కారు అరాచక పాలనకు ముగింపు
- 'మన్యం'లో అభివృద్ధి శూన్యం
- ఐదేళ్లూ ప్రజా సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం
- టీడీపీ నాయకులు, కార్యకర్తలపై కక్షపూరిత చర్యలు
- ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నేతలపైనా కేసులు
- భూ కబ్జాలు, మట్టి దందాల్లో వైసీపీ ప్రజాప్రతినిధులు
- నాలుగు నియోజకవర్గాల్లో కూటమికి పట్టం కట్టిన ఓటర్లు
- సంక్షేమం, అభివృద్ధి కావాలంటున్న ప్రజలు



(పార్వతీపురం- ఆంధ్రజ్యోతి)

వైసీపీ సర్కారు ఐదేళ్ల పాటు సాగించిన విధ్వంసానికి జిల్లావాసులు చరమగీతం పాడారు. అరాచక పాలనకు ముగింపు పలికారు. ప్రజాస్వామ్యంలో నియంతృత్వానికి, అణచివేత, కక్ష సాధింపు చర్యలకు తావులేదని చాటి చెప్పారు. తమ అమూల్యమైన ఓటుతో ఆ పార్టీ నేతలకు గట్టిగా బుద్ధి చెప్పారు. గతంలో అధికార పీఠంపై కూర్చోబెట్టిన ప్రజలే ఇప్పుడు వైసీపీని అధఃపాతాళానికి తొక్కేశారు. జిల్లాలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులకు తిరుగులేని విజయాన్ని అందించారు. సాలూరు, పార్వతీపురం, కురుపాంలో టీడీపీ, పాలకొండ జనసేన పార్టీ అభ్యర్థులకు భారీ మెజార్టీని అందించారు. తమకు అభివృద్ధి, సంక్షేమం రెండూ ముఖ్యమని తేల్చి చెప్పారు. టీడీపీ అధినేత చంద్రబాబు పాలనలో జిల్లా తిరిగి ప్రగతి పథంలో నడుస్తుందనే నమ్మకంతో కూటమి అభ్యర్థులకు పట్టం కట్టారు. కాగా గత ఐదేళ్లలో వైసీపీ సర్కారు పాలనలో 'మన్యం'లో పరిస్థితులను ఇప్పుడు తెలుసుకుందాం.

నిధుల్లేవ్.. పనుల్లేవ్..

జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులను వైసీపీ సర్కారు గాలికొదిలేసింది. వాటి ఆధునీకీకరణ మాటెలా ఉన్నా.. కనీసం నిర్వహణకు కూడా నిధులు మంజూరు చేయలేదు. రైతుల గోడును కూడా సర్కారు పట్టించుకోలేదు. సాగునీరు, విత్తనాలు, ఎరువులు, పంటలు విక్రయం, గిట్టుబాటు ధర .. ఇలా అనేక విషయాల్లో ఏటా అన్నదాతలు ఇబ్బందులు ఎదుర్కొన్నా ప్రభుత్వం స్పందించలేదు. మరోవైపు 'మన్యం'లో అనేకచోట్ల నెలకొన్న తాగునీటి సమస్య, ఏజెన్సీ ప్రాంతాలపైనా దృష్టి సారించలేదు. విద్య, వైద్య సదుపాయాలపైనా నిర్లక్ష్యంగా వ్యవహరించింది. దీంతో నేటికీ గిరిజన గ్రామస్థులకు డోలీ కష్టాలు తప్పడం లేదు. అనేక కొండ శిఖర గ్రామాలకు రహదారి సౌకర్యం కూడా కల్పించలేదు. ప్రధానంగా జిల్లాలో ప్రధాన రహదారులకు మరమ్మతులు కూడా చేపట్టలేకపోయారు. భారీ గోతులతో అధ్వానంగా మారిన రోడ్లపై తరచూ ప్రమాదాలు జరిగినా.. పట్టించుకునే వారే కరువయ్యారు. జిల్లాలో నిరుద్యోగ యువత, గిరిజన విద్యార్థులకు ఉపాధి లేకుండా చేశారు. దీంతో ఎంతోమంది ఇతర రాష్ట్రాలకు వలస బాట పట్టాల్సిన దుస్థితి కల్పించారు. జిల్లాలో సీతానగరం, కొమరాడ మండలాల్లో ప్రధాన వంతెన నిర్మాణాలను కూడా పూర్తి చేయలేకపోయారు. వైసీపీ పాలనలో విద్యుత్, ఆర్టీసీ చార్జీలను ఇష్టానుసారంగా పెంచి ప్రజలపై పెను భారం మోపారు. నిత్యావసరాల ధరలు అదుపులోకి తేలేకపోయారు. ఇక వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్‌పై బాదుడే బాదుడు.. కనీసం రాష్ట్ర ప్రభుత్వ వాటా కింద కొంతైనా రాయితీ ఇవ్వలేదు.

ప్రశ్నిస్తే జైలుకే..

ప్రశ్నించే సామాన్యులను కేసులతో భయపెట్టారు. ప్రతిపక్ష నేతలనే కాదు పార్టీకి విరుద్ధంగా మాట్లాడిన ప్రజాప్రతినిధులు, తమ సమస్యలు పరిష్కరించాలని పలు దఫాలు రోడ్డెక్కిన ప్రజా సంఘాల నేతలను సైతం వైసీపీ సర్కారు వదలలేదు. అక్రమ కేసులు బనాయించి.. వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది.

ఉద్యోగుల మనసుకు గాయం

వైసీపీ సర్కారు పాలనలో ప్రభుత్వ ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని చెప్పవచ్చు. వారి సమస్యలను పరిష్కరించకపోగా ఇతర అవసరాల కోసం ఉద్యోగులు దాచుకున్న సొమ్మును కూడా వైసీపీ ప్రభుత్వం దారి మళ్లించింది. ఆ సొమ్మును ఇవ్వాలని అడిగిన ఉద్యోగులపై అక్రమంగా కేసులు నమోదు చేసింది. ప్రతినెలా ఒకటో తేదీకి పింఛన్, జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేసిన వారిపైనా కక్ష సాధింపు చర్యలకు దిగారు. ఎవరైనా ఆందోళనలకు పిలుపునిస్తే చాలు.. సర్కారు ఆదేశాలతో ముందుగా ఆ సంఘ ప్రతినిధులను ఇంటి వద్దే పోలీసులు నిర్బంధించే వారు. ఇంకొంత మందిని పోలీస్ స్టేషన్లకు తరలించే వారు. ప్రభుత్వ, కాంట్రాక్టు ఉద్యోగులు, అంగన్‌వాడీ, ఆశ, మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు ఇలా అన్ని వర్గాల వారు సమస్యల పరిష్కారానికి ఉద్యమించారు. వీరి పోరాటాన్ని బలవంతంగా అణచివేయడానికి ప్రయత్నించారు.

ఎక్కడ చూసినా కబ్జాలే..

జిల్లాలోని కొంతమంది వైసీపీ ఎమ్మెల్యేలు, ఆ పార్టీ నాయకులు గత ఐదేళ్ల కాలంలో యథేచ్ఛగా భూ కబ్జాలకు పాల్పడుతూ.. కోట్లాది రుపాయలను సంపాదించారు.. తెరవెనుక ఉండి ఇసుక, మట్టి దందాలను నడిపించారు. మరి కొంతమంది గ్రానైట్ తవ్వకాలకు పూర్తి సహకారాన్ని అందించారు. చాలాచోట్ల వైసీపీ నాయకులే కాంట్రాక్టర్లుగా అవతారాలు ఎత్తి కోట్లాది రుపాయలను సంపాదించారు. జిల్లాలో మూడు నియోజకవర్గాల్లో ఏ అధికారి ఏ పని చేయాలన్నా.. ముందుగా స్థానిక ఎమ్మెల్యే దగ్గర అనుమతి తీసుకోవాల్సిన పరిస్థితి. అలా చేయకుంటే బదిలీ చేసేవారు. జిల్లాలోని ఓ నియోజకవర్గ ఎమ్మెల్యే అయితే రెవెన్యూ శాఖనే తన ఆధీనంలోకి తెచ్చుకున్నారనే ఆరోపణలు లేకపోలేదు. కొన్ని నియోజకవర్గాల్లో అయితే ఎమ్మెల్యేలను భాగస్వాములుగా చేసుకుంటే గానీ రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేసుకోలేని పరిస్థితి. ఇలా చెప్పుకుంటే పోతే గత ఐదేళ్లలో వైసీపీ నేతల తీరుతో జిల్లావాసులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

SCHOLARSHIP ALERT

Kotak Junior Scholarship

Description: Under the CSR initiative on Education & Livelihood by the Kotak Mahindra Group Companies, Kotak Education Foundation invites applications for Kotak Junior Scholarship 2024-25 from Class 10 passed students within the Mumbai Metropolitan Region.

Eligibility: Applicants must have obtained over 85% marks in their Class 10 board examination (SSC/CBSE/ICSE) in 2024.

- They must have secured admission in Class 11 at junior colleges/schools for Arts, Commerce or Science streams in the Mumbai Metropolitan Region (MMR) for the academic year 2024-25.
- The annual family income of applicants must be INR 3,20,000 or below.
- Students must reside within the Mumbai Metropolitan Region.

Prizes & Rewards: Scholarship of INR 3,500 per month along with mentorship support, academic assistance, career guidance, and exposure visits.

Last Date to Apply: 30-06-2024

Application mode: Online *Short Url:* www.b4s.in/aj/KJSP2

దిక్సూచి

Aspire Leaders Program

Description: The global Aspire Leaders Program is a fully funded 14-week online leadership program offered by the Aspire Institute. It has been designed to help students unlock their potential and become well-rounded professionals.

Eligibility: This program is open for students within the age group of 18-29 years. The annual household income of the applicants should be less than 8,00,000. Only first-generation learners are eligible to apply for the program.

Participants who have enrolled in or completed an undergraduate program in the last three years can apply. Applicants must have an intermediate level of proficiency in English.

Prizes & Rewards: Free access to training modules, live sessions by Havard faculty, and much more

Last Date: 03-07-2024 *Application:* Online

Short Url: www.b4s.in/aj/ALPS1

buddy4study.com

'దిక్సూచి' వెబ్ పేజీలో..
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/la52NWCలో చదవండి.

Mirae Asset Foundation Scholarship Program



Description: Mirae Asset Foundation invites applications from students who are currently pursuing undergraduate or postgraduate courses across India.

Eligibility: Open to students who are currently pursuing undergraduate or post-graduate courses across India. Applicants must have scored at least 60% in the previous academic year. The annual family income of the applicants must not exceed INR 8,00,000.

Prizes & Rewards: Scholarships up to INR 50,000

Last Date to Apply: 26-06-2024

Application mode: Online applications only

Short Url: www.b4s.in/aj/MAFS1

జయశంకర్ వ్యవసాయ వర్సిటీలో డిప్లొమాలు

హైదరాబాద్-రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ(పీజేటీఎస్ఏయూ)- డిప్లొమా ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. అగ్రికల్చర్, ఆర్గానిక్ అగ్రికల్చర్, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ విభాగాలు ఉన్నాయి. అగ్రికల్చరల్ స్ట్రీమ్‌లో తెలంగాణ పాలిసెట్ 2024 ర్యాంక్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీ పాలిటెక్నిక్ కళాశాలల్లో 260 సీట్లు, అనుబంధ ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలల్లో 540 సీట్లు ఉన్నాయి. మొత్తం సీట్లలో 85 శాతం సీట్లను స్థానికులకు నిర్దేశించారు. గ్రామీణ పాఠశాలల్లో కనీసం నాలుగేళ్లు చదివిన విద్యార్థులకు ప్రతి విభాగంలో 60 శాతం సీట్లు కేటాయించారు. ఈ ప్రోగ్రామ్‌లను ఆంగ్ల మాధ్యమంలో నిర్వహిస్తారు. తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.

డిప్లొమా ఇన్ అగ్రికల్చర్: ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీ అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ కళాశాలల్లో మొత్తం 240 సీట్లు ఉన్నాయి. జోగిపేటలో బాలికల పాలిటెక్నిక్; బసంత్‌పూర్, జమ్మికుంట, మల్‌తుమ్మెదలలో బాలుర పాలిటెక్నిక్ కాలేజీలు ఉన్నాయి. వీటితో పాటు పాలెం, పొలాస, కంపసాగర్, మధిర, సిరిసిల్లా, రుద్రూర్ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఒక్కోదానిలో 20 సీట్లు; నారాయణపేట పాలిటెక్నిక్ కళాశాలలో 40 సీట్లు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా యూనివర్సిటీ అనుబంధ కళాశాలల్లో మొత్తం 390 సీట్లు ఉన్నాయి.

డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్: ప్రోగ్రామ్ వ్యవధి మూడేళ్లు. సంగారెడ్డి-కందిలోని అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ పాలిటెక్నిక్‌లో 20 సీట్లు ఉన్నాయి. మెదక్-తునికి, ఖమ్మం-సత్తుపల్లి, సంగారెడ్డి-తుర్కాల ఖానాపూర్‌లలో ఉన్న అనుబంధ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఒక్కోదానిలో 30 చొప్పున మొత్తం 90 సీట్లు ఉన్నాయి.

డిప్లొమా ఇన్ ఆర్గానిక్ అగ్రికల్చర్: ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. వికారాబాద్-గింగుర్తిలోని ఏకలవ్య ఆర్గానిక్ అగ్రికల్చర్ పాలిటెక్నిక్‌లో 60 సీట్లు ఉన్నాయి.

అర్హత వివరాలు: ఆంధ్రప్రదేశ్/తెలంగాణ స్టేట్ బోర్డ్ నిర్వహించే పదోతరగతి పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, ఎన్ఐఓఎస్, తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీల అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. కనీసం 35 శాతం మార్కులు తప్పనిసరి. అగ్రికల్చరల్ విభాగంలో తెలంగాణ పాలిసెట్ 2024 ర్యాంక్ పొంది ఉండాలి. అభ్యర్థుల వయసు 2024 డిసెంబరు 31 నాటికి 15 ఏళ్లు నిండి ఉండాలి. గరిష్ఠ వయో పరిమితి 22 ఏళ్లు.

- **ఫీజు:** జనరల్ అభ్యర్థులకు రూ.1200; దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.600
- **రిజిస్ట్రేషన్ ఫీజుకు చివరి తేదీ:** జూన్ 25
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** జూన్ 26
- **ఆన్‌లైన్ దరఖాస్తులో కరెక్షన్స్:** జూన్ 27
- **వెబ్‌సైట్:** diploma.pjtsau.ac.in

ప్రియమైన మామయ్యకు...

చంద్రబాబు, బాలకృష్ణకు జూనియర్ ఎన్టీఆర్ అభినందనలు



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తెలుగు దేశం పార్టీలోని పలువురు నేతలకు జూనియర్ ఎన్టీఆర్ అభినందనలు తెలిపారు. బుధవారం ఉదయం ఆయన సోషల్ మీడియా వేదికగా టీడీపీ అధినేత చంద్రబాబునాయుడిని మామయ్య, బాలకృష్ణను బాబాయ్, పురందేశ్వరిని అత్త అని సంబోధిస్తూ ఈ ట్వీట్ చేయడం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. "ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో చరిత్రాత్మక విజయం సాధించిన ప్రియమైన మామయ్య నారా చంద్రబాబు నాయుడుకు నా హృదయపూర్వక అభినందనలు. మీ ఈ విజయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపున నడిపిస్తుందని ఆశిస్తున్నాను. మంగళగిరిలో అద్భుతమైన మెజారిటీతో గెలిచిన నారా లోకేశ్‌కి, మూడోసారి హిందూపూర్‌లో జయభేరి మోగించిన బాలకృష్ణ బాబాయికి, ఎంపీలుగా గెలిచిన భరత్, పురందేశ్వరి అత్తకి నా శుభాకాంక్షలు. అలాగే ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన పవన్‌కల్యాణ్‌కు కూడా నా హృదయపూర్వక శుభాకాంక్షలు" అని ఎక్స్‌లో పేర్కొన్నారు.

తొలిసారి ఇటువంటి పాత్ర చేశా



టాలీవుడ్ చందమామగా పేరు తెచ్చుకున్న స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ లీడ్ రోల్‌లో నటించిన పవర్‌ఫుల్ యాక్షన్ థ్రిల్లర్ 'సత్యభామ'. నవీన్‌చంద్ర కీలక పాత్ర పోషించగా, సుమన్ చిక్కాల దర్శకత్వం వహించారు. బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మించారు. రేపు ఈ సినిమా విడుదలవుతున్న సందర్భంగా కాజల్, చిత్ర నిర్మాతలు బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి మీడియాతో ముచ్చటించారు "దర్శకుడు సుమన్ చిక్కాల ఈ సినిమా కథ చెప్పిన వెంటనే ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా ఓకే చేశా. ఒక పోలీసాఫీసర్ ఎమోషనల్ జర్నీ ఇది. నేను ఇప్పటివరకూ ఎన్నో పాత్రలు చేశాను.. కానీ ఇటువంటి ఎమోషనల్ యాక్షన్ రోల్‌లో నటించడం ఫస్ట్ టైమ్. ఇందులోని యాక్షన్ సీక్వెన్స్ అన్నీ సహజంగా ఉంటాయి. సస్పెన్స్ థ్రిల్లర్ మూవీస్ ఇష్టపడే ప్రేక్షకులకు ఈ చిత్రం చాలా బాగా నచ్చుతుంది. మీరు ట్రైలర్‌లో చూసిన దాని కంటే ఎన్నో ట్విస్ట్‌లు సినిమాలో ఉంటాయి. శ్రీచరణ్ పాకాల ఈ సినిమాకు అద్భుతమైన సంగీతంతో పాటూ అదిరిపోయే నేపథ్య సంగీతం ఇచ్చారు" అని చెప్పారు.

హేమను సస్పెండ్ చేస్తున్న 'మా'?



రేవ్ పార్టీ కేసులో అరెస్టైన నటి హేమపై మూవీ ఆర్టిస్టు అసోసియేషన్ ('మా') కమిటీ క్రమశిక్షణ చర్యలు తీసుకునేందుకు సిద్ధమైంది. ఆమె దోషిగా తేలితే చర్యలు తప్పవని 'మా' అధ్యక్షుడు మంచు విష్ణు ఇటీవల పేర్కొన్నారు. అందులో భాగంగా ఆయన కమిటీ సభ్యులు అభిప్రాయాలను కోరినట్లు తెలిసింది. మెజారిటీ సభ్యులు హేమను సస్పెండ్ చేయాల్సిందేనని వెల్లడించినట్లు సమాచారం. రేవ్ పార్టీ కేసు నుంచి హేమకు క్లీన్ చిట్ వచ్చేంత వరకూ 'మా' నుంచి సస్పెండ్ చేసేందుకు 'మా' కార్యవర్గం సిద్ధమైనట్లు తెలిసింది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన గురువారం వెల్లడయ్యే అవకాశం ఉంది.

24 గంటల కస్టడీ

ఇదిలా ఉంటే జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న హేమను సీసీబీ పోలీసులు బుధవారం కస్టడీకి తీసుకున్నారు. ఆనేకల్ జేఎంఎఫ్‌సీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసి, 24 గంటలపాటు విచారణ కోసం అనుమతి తీసుకున్నారు. సీసీబీ పోలీసులు హేమను అరెస్టు చేసిన రోజే ప్రాథమికంగా విచారించారు. మరింత సమాచారం కోసం ఆమెను కస్టడీకి తీసుకున్నారు.

సెకండ్ ఇన్నింగ్స్ సూపర్

రాహుల్



కార్తికేయ గుమ్మకొండ, రాహుల్ టైసన్ హీరోలుగా నటించిన 'భజే వాయువేగం' చిత్రం ఇటీవల విడుదలై విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. దర్శకుడు శేఖర్ కమ్ముల రూపొందించిన 'హ్యాపీ డేస్' చిత్రంలో నలుగురు హీరోల్లో ఒకరిగా నటించి, 'టైసన్' పాత్రతో మంచి గుర్తింపు తెచ్చుకున్న రాహుల్ 'భజే వాయువేగం' సినిమాతో సెకండ్స్ ఇన్నింగ్స్ ప్రారంభించారు. అన్ని వర్గాల ప్రేక్షకులూ చిత్రాన్ని బాగా ఆదరిస్తున్నారనీ, తన పాత్రకు కూడా మంచి స్పందన వస్తోందని రాహుల్ 'చిత్రజ్యోతి'కి తెలిపారు. 'ఈ సినిమా విడుదలకు ముందు ఫ్రెండ్స్, ఫ్యామిలీ మెంబర్స్, యూనిట్ సభ్యులందరం కలసి చూశాం. సినిమా బాగా వచ్చిందనీ, తప్పకుండా హిట్ అవుతుందని మా అందరికీ నమ్మకం కలిగింది. అదే అభిప్రాయాన్ని ప్రేక్షకులు కూడా వ్యక్తం చేస్తున్నారు. నా సెకండ్ ఇన్నింగ్స్ మరో మంచి సినిమాతో ప్రారంభించినందుకు ఆనందంగా ఉంది' అన్నారు రాహుల్.

ఈ సినిమాలో అవకాశం ఎలా వచ్చిందని అడిగితే 'యూవీ క్రియేషన్స్ ఓ చిన్న సినిమా ప్లాన్ చేస్తూ నాకు హీరోగా అవకాశం ఇచ్చింది. ఆ సినిమా పేరు 'గోడ' అది నిర్మాణంలో ఉండగానే యూవీ క్రియేషన్స్ నిర్మాతలే 'భజే వాయు వేగం' సినిమా ప్రారంభించారు. కార్తికేయ హీరోగా నటించే ఆ సినిమాలో సెకండ్ హీరో కోసం వెదుకుతుంటే ఆ చిత్ర దర్శకుడు ప్రశాంత్‌రెడ్డికి నా పేరు సూచించారు యూవీ క్రియేషన్స్ అధినేతలు. 'గోడ' సినిమాలో నేను చేసిన వర్క్ చూసి సంతృప్తి చెంది ప్రశాంత్‌రెడ్డి ఇందులో అవకాశం ఇచ్చారు. ఒకే సంస్థలో రెండు మంచి చిత్రాలు రావడం.. రియల్లీ ఐయామ్ లక్కీ' అని చెప్పారు రాహుల్. ఈ సినిమాతో కార్తికేయ రూపంలో మంచి స్నేహితుడు లభించాడనీ, సినిమాలో తామిద్దరి మధ్య మంచి కెమిస్ట్రీ కుదిరిందని ఆయన తెలిపారు. కార్తికేయ, తను, తనికెళ్ల భరణి మధ్య వచ్చే సన్నివేశాలు ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటున్నాయని చెప్పారు. తన కొత్త సినిమాల గురించి వివరిస్తూ 'గోడ' చిత్రం షూటింగ్ పార్ట్ పూర్తయింది. సెకండ్ ఇన్నింగ్స్‌లో నాకు అది సెకండ్ ఫిల్మ్ అవుతుంది. మూడో సినిమా ఇప్పుడు నిర్మాణంలో ఉంది. వార్ నేపథ్యంలో భారీ బడ్జెట్‌తో రూపుదిద్దుకొనే ఆ చిత్రాన్ని నా స్నేహితుడే నిర్మిస్తున్నారు. అది నా డ్రీమ్ ప్రాజెక్ట్. చాలా కాలం నుంచి దాని మీద వర్క్ చేసి ఇప్పుడు షూటింగ్ ప్రారంభించాం. శివ అని కొత్త దర్శకుడిని పరిచయం చేస్తున్నాం. ఇందులో నేను సోలో హీరోగా నటిస్తున్నాను. ఆర్మీలో ఆయుధాలను ఎలా ఉపయోగిస్తారో, వాళ్ల ట్రైనింగ్ ఎలా ఉంటుందో నాలుగు నెలల పాటు ఓ ఆర్మీ పర్సన్ దగ్గర శిక్షణ తీసుకున్నాను. దీని తర్వాత టైమ్ ట్రావెల్ ఫిల్మ్ చేస్తున్నాను. ఈ చిత్రాలన్నీ నాకు మంచి పేరు తెస్తాయనే నమ్మకంతో ఉన్నాను' అన్నారు రాహుల్.

'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/ZZ1WLfw లో చదవండి.

టీడీపీ శ్రేణుల సంబరాలు

- వాడవాడలా వేడుకలు
- ఎమ్మెల్యేలకు సన్మానాలు



బేబీనాయనను అభినందనలతో ఉక్కిరిబిక్కిరి చేస్తున్న అభిమానులు



బొబ్బిలి పట్టణంలో చిన్నారుల అభిమానం

బొబ్బిలి, జూన్ 5: బొబ్బిలి ఎమ్మెల్యేగా అఖండ మెజారిటీతో ఎన్నికైన ఆర్‌వీఎస్‌కేకే రంగారావు (బేబీనాయన)ను అభినందించేందుకు జిల్లా వ్యాప్తంగా ఆయన అభిమానులు, కార్యకర్తలు, పార్టీ ముఖ్యనాయకులు వేల సంఖ్యలో తరలివస్తున్నారు. బుధవారం బొబ్బిలి కోటకు జనం పోటెత్తారు. పార్టీ శ్రేణులు, అభిమానులు బేబీనాయనకు పూల గుచ్చాలు అందించేందుకు ఎగబడడమే కాక, ఆయనను పైకి ఎత్తేస్తుండడంతో వారి అభిమానానికి ఆయన ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు బొబ్బిలి కోటలో జనం తాకిడి తగ్గలేదు. పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన టీడీపీ నాయకులు, అభిమానులు పెద్దసంఖ్యలో వచ్చి శుభాకాంక్షలు చెబుతున్నారు. స్థానిక దర్బారుమహల్‌లో మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడుకు నియోజకవర్గ కార్యకర్తలు, అభిమానులు అభినందనలు తెలుపుతూ ఆయనతో కూడా సెల్ఫీ ఫోటోలు దిగేందుకు ఎగబడ్డారు. ● ఎమ్మెల్యేగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి నుంచి ధ్రువీకరణపత్రం అందుకొని బొబ్బిలి వస్తున్నప్పుడు బొబ్బిలి నియోజకవర్గ సరిహద్దు అయిన రామభద్రపురం మండలం ఆరికతోట గ్రామ జాతీయరహదారి దగ్గర వేల సంఖ్యలో పార్టీ శ్రేణిలు గుమికూడి స్వాగతం పలికారు. బైకులతో అభిమానులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు.

● పట్టణంలోని నాయుడు కాలనీ, గొల్లవీధి తదితర ప్రాంతాలలో అభిమానులు కేక్ కట్ చేశారు. చిన్నారులు సైతం బేబీనాయన కటౌట్ పెట్టుకొని కేక్ కట్ చేసి కేరింతలు కొట్టారు.

బాడంగి, జూన్ 5: కోడూరు వైసీపీ పార్టీకి కంచుకోట. నేడు ఆ కోటకు బీటలువారి కళాహీనమైంది. ఎంపీపీ సొంత గ్రామమైన ఇక్కడ గత ఎన్నికల్లో 786 ఓట్ల మెజార్టీ సాధించగా నేడు టీడీపీ సునామీతో తిరిగి 206 ఓట్లు వెనుకబడింది. గ్రామంలో టీడీపీ నాయకులైన జిల్లా బీసీ సాధికారిత కన్వీనర్ కొల్లి అప్పలనాయుడు, ఎంపీటీసీ మరిపి రమేష్, రాష్ట్ర ఆర్యవైశ్య సంఘ జనరల్ సెక్రటరీ అడ్డా గోవిందరావు ఆధ్వర్యంలో ఈ సంబరాలు చేసుకున్నారు.



బాడంగి: బేబీనాయన చిత్రపటానికి క్షీరాభిషేకం

జామి, జూన్ 5: కూటమి గెలుపుతో జామిలో మాజీ సర్పంచ్ ఇప్పాక వెంకటత్రివేణి ఆధ్వర్యంలో కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. కేకు కట్ చేసి తినిపించుకున్నారు.



జామిలో సంబరాలు

రాజాం: రాజాంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు నంది సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. నంది సూర్యప్రకాష్‌రావు, వంజరాపు రాము తదితరులు ఉన్నారు.



రాజాం: కేక్ కట్ చేస్తున్న పట్టణ పార్టీ అధ్యక్షుడు సూర్యప్రకాష్‌రావు

రేగిడి, జూన్ 5: రేగిడి మండలంలో సంబరాలు మిన్నంటాయి. గ్రామగ్రామన కేక్‌లు కట్‌చేసి, స్వీట్‌లు పంచుతూ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. మండలంలో టీడీపీ 2900 పైచిలుక మెజార్టీ ఓట్లు రావటంతో సంబరాలు అంబరాన్ని తాకాయి. అనంతరం రాజాంలోని కోండ్రు క్యాంప్ కార్యాలయానికి తరలివెళ్లి కోండ్రును కలిసి అభినందనాలు తెలిపారు.



రేగిడి: సంకిలిలో కేక్ కట్‌చేసి విక్టరీ సింబల్ చూపిస్తున్న టీడీపీ శ్రేణులు

ఎంపీకి అభినందన

చీపురుపల్లి: విజయనగరం ఎంపీగా గెలుపొందిన కలిశెట్టి అప్పలనాయుడును చీపురుపల్లిలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి విసినిగిరి శ్రీనివాసరావు ఆయన నివాసంలో కలిసి అభినందించారు. ఈ సందర్భంగా తన విజయానికి కృషి చేసిన జనసేన నాయకులను ఎంపీ ధన్యావాదాలు తెలిపారు. ఎంపీని కలిసిన వారిలో కోండ్రు లక్ష్మ, రేగాన అప్పలనాయుడు, రామారావు, జనసేనశంకర్, కర్నపు కనకరాజు ఉన్నారు.

భోగాపురం: మండలంలోని పోలిపల్లిలో బుధవారం నెల్లిమర్ల టీడీపీ ఇన్‌చార్జి కర్రోతు బంగార్రాజును టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు, అభిమానులు అభినందించారు. కూటమి గెలుపునకు శ్రమించి అధిక మెజార్టీ రావడానికి కృషిచేయడంతో శుభాకాంక్షలు తెలియజేశారు.



చీపురుపల్లి: అప్పలనాయుడును అభినందిస్తున్న నాయకులు



ఎమ్మెల్యే అదితిగజపతిరాజును అభినందిస్తున్న విజయ్‌కుమార్ అవనాపు దంపతులు

మరింత బాధ్యతగా ఉండాలి: అదితి

విజయనగరం (ఆంధ్రజ్యోతి) జూన్ 5: ప్రజా సేవలో శ్రేణులంతా మరింత బాధ్యతగా ఉండాలని విజయనగరం ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మీ గజపతిరాజు పిలుపునిచ్చారు. విజయనగరం ఎమ్మెల్యేగా గెలిచిన అదితికి టీడీపీ నేతలు పిళ్లా విజయకుమార్, వినాయకమ్మా, అవనాపు విజయ్, భార్గవి తదితరులు ఆమెకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనమంతా ఓ టీమ్‌గా ఏర్పడి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలన్నారు. అవనాపు విజయ్ మాట్లాడుతూ జిల్లాలోనే 60వేలకు పైగా అత్యధిక మెజార్టీ సాధించిన ఘనత అదితిదే అన్నారు. అశోక్, అదితి అంటేనే అభివృద్ధికి చిరునామ అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

విజయనగరం రూరల్: ఎన్‌డీఏ కూటమి అభ్యర్థిగా విజయనగరం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన అదితి గజపతిరాజుకి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రసాదుల కనకమహాలక్ష్మీ, కార్పొరేటర్ కర్రోతు రాధామణి, టీడీపీ మహిళా విభాగం నాయకులు అనురాద బేగం, కొర్నాన రాజ్యలక్ష్మి, రొబ్బి వీరలక్ష్మీ, కిల్లాన పార్వతీ, సియ్యాదుల ఝాన్సీ, వివిధ డివిజన్లు, అదే విధంగా మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులంతా బుధవారం పార్టీ కార్యాలయంలో అదితి గజపతిరాజుని కలిసి అభినందనలు తెలిపారు.



భోగాపురం: బంగార్రాజును అభినందిస్తున్న కూటమి నాయకులు

'ఎవరు గెలిచినా మీదే గెలుపు' విజేతలు వీరే

● ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో కూపన్ల డ్రా

రూ.10 వేలు అందుకోనున్న విజేతలు వీరే..

1) ధర్మాన సూర్యనారాయణ, దేవాది, నరసన్నపేట, శ్రీకాకుళం జిల్లా
2) మాడెం నారాయణ, తోటవారి వీధి, పార్వతీపురం

రూ. 5 వేలు అందుకోనున్న విజేతలు వీరే..

1) చంద్రమౌళి విశ్వనాథ, నటరాజ కాలనీ, విజయనగరం
2) ఎం.సీతారామమూర్తి, దాసన్నపేట, డాల్ఫిన్ హైట్స్, విజయనగరం
3) త్రినాథరావు రెడ్డి, డకిని వీధి, విజయనగరం
4) బమ్మిడి వైకుంఠరావు, పెద్దవీధి, బలరాంపురం, టెక్కలి, శ్రీకాకుళం జిల్లా
5) వై.నారాయణరావు, శ్రీకాకుళం
6) చెముడుపాటి సన్యాసిరావు, గుజరాతీపేట, శ్రీకాకుళం

ఎచ్చెర్ల: అసెంబ్లీ ఎన్నికల్లో కచ్చితంగా టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి గెలుస్తుందని ముందే చెప్పిన వారికి ఆంధ్రజ్యోతి నుంచి నగ దు పురస్కారాలు లభించాయి. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయి.. అంచనాలను ప్రజల నుంచి ఆహ్వానించేందుకు గాను 'ఎవరు గెలిచినా మీదే గెలుపు' పేరిట 'ఆంధ్రజ్యోతి' వినూత్న ప్రయో గానికి ఎన్నికల నేపథ్యంలో ఇటీవల శ్రీకారం చుట్టింది. ఈ మేరకు ఆంధ్రజ్యోతి దినపత్రికలో వారానికి రెండు చొప్పున మొత్తం ఎనిమిది కూపన్లను ప్రచురించిన విషయం తెలిసిందే. ఇలా ప్రచురితమైన కూపన్లను కత్తిరించి.. అందులో ఫలానా పార్టీ నుంచి ఫలానా నియోజకవర్గంలో గెలుస్తారంటూ ప్రజలు అంచనా వేసి వాటిని ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయానికి పంపారు. ఇందులో అత్యధికమంది ఎన్డీఏ కూటమి గెలుస్తుందని ఊహించి ముందుగానే కూపన్లు పంపారు. ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం



జిల్లాలకు సంబంధించి కూపన్లలో బుధవారం ఎచ్చెర్ల ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో బ్రాంచి మేనేజర్ రౌతు సోమశంకరరావు తదితరులు డ్రా తీశారు. విజేతలను ప్రకటించారు. చెక్కు రూపంలో బహుమతులను త్వరలో విజేతలకు అందజేయనున్నారు. కార్యక్రమంలో ఎడిషన్ ఇన్‌చార్జి పి.బయపరెడ్డి, ఏసీఎం అనంత్ కుమార్, యాడ్ మేనేజర్ ఉమామహేశ్వరరావు, ఎడిటోరియల్, యాడ్స్, సర్క్యులేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



సుబ్బారావు (ఫైల్)

దత్తిరాజేరు, జూన్ 5: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించి స్టేషన్ బూర్జవలస ఎస్ఐ లక్ష్మీప్రసన్నకుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పప్పల లింగాలవలస గ్రామానికి చెందిన పరిగి సుబ్బారావు(48) సొంత పనుల నిమిత్తం బయటకు వెళ్లి తమ స్వగ్రామం వస్తుండగా జగన్నాథపురం దుర్గమ్మగుడి సమీపాన ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొంది. ఈ ప్రమాదంలో సుబ్బారావు అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య లీలా, కుమారుడు అజయ్ ఉన్నారు. భార్య లీలా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వ్యాన్, బైకు ఢీ.. యువకుడి మృతి

దత్తిరాజేరు: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించి స్టేషన్ బూర్జవలస ఎస్ఐ లక్ష్మీ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కోరపుకొత్తవలస గ్రామం నుంచి గొంతేన శ్రీనివాసరావు(24), ఎస్‌వీవీ సముద్రం బైక్‌పై విజయనగరం వైపు వెళ్తుండగా గజపతినగరం నుంచి రామభద్రపురం వైపు వస్తున్న బొలేరో ఎదురుగా ఢీకొంది. మండలంలోని మరడాం జంక్షన్ వద్ద జాతీయ రహదారిపై చోటుచేసుకున్న ఈ ప్రమాదంలో శ్రీనివాసరావు అక్కడికక్కడే మృతిచెందాడు. వెనుక కూర్చున్న సముద్రానికి గాయాలు కావడంతో 108లో గజపతినగరం ఆసుపత్రికి తరలించి అక్కడి నుంచి మెరుగైన చికిత్సకోసం విజయనగరం జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లారు. మృతుడు శ్రీనివాసరావుది అనకాపల్లి జిల్లా వెంకన్నపాలెంగా గుర్తించారు. సముద్రం కోరపుకొత్తవలస గ్రామానికి చెందిన వ్యక్తిగా తెలిపారు. సముద్రం ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు తెలిపారు.

మిగులు సీట్లకు దరఖాస్తులు ఆహ్వానం

లక్కవరపుకోట: ఉమ్మడి విజయనగరం జిల్లాలో గల మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో ఖాళీగా ఉన్న సీట్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జమ్మాదేవిపేట ఎంజేపీ పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ పాత్రో తెలిపారు. నెల్లిమర్ల, కొత్తవలస, గంట్యాడ, గజపతినగరం, బొబ్బిలి, జమ్మునారాయణపురం, కురుపాం, సాలూరు పాఠశాలల్లో 6, 7, 8, 9 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లకు ఈ నెల 5 నుంచి 15వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ నెల 20న పరీక్ష నెల్లిమర్లలో జరుగుతుందన్నారు.

రేపు విద్యుత్ కోతలు

లక్కవరపుకోట: మండలంలో ఎల్.కోట విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11కేవీ లైన్లలో నిర్వహణ పనుల కారణంగా శుక్రవారం 5 గ్రామాలకు విద్యుత్ కోత ఉంటుందన్నారు. ఖాసాపేట, కొట్యాడ, తలారి, రంగారాయపురం, సంతపేట గ్రామాలల్లో రజు ఉదయం 8 గంటల నుంచి గంట వరకు విద్యుత్ ఉండదని ఈఈ సురేష్‌బాబు తెలిపారు.

సంయమనం పాటించాలి

విజయనగరం క్రైం: సార్వత్రిక ఎన్నికల ఫలితాలు విడుదలైన నేపథ్యంలో ప్రజలంతా సంయమనం పాటించాలని, వివాదాలకు దూరంగా ఉండాలని ఎస్పీ దీపిక కోరారు. సార్వత్రిక ఎన్నికల ఫలితాల నేపథ్యంలో మంగళవారం రాత్రి జిల్లాలో ఎటువంటి ఘటనలు జరగకుండా జిల్లా వ్యాప్తంగా ముందుగా గుర్తించిన గ్రామాలు, ప్రాంతాల్లో పోలీసు పికెట్ ఏర్పాటు చేశారు. అవాంఛనీయ ఘటనలు లేకుండా పెట్రోలింగు చేపట్టారు.

పర్యావరణ పరిరక్షణకు నడుం బిగిద్దాం

రేగిడి: ప్లాస్టిక్, ఇతర పర్యావరణ నిషేధిత వస్తువుల వినియోగానికి దూరంగా ఉండి పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించాలని ఎంఈవో వరప్రసాదరావు ఉపాధ్యాయులకు సూచించారు. మండలంలో కందిశ హైస్కూల్‌లో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటి ప్లాస్టిక్ అనర్థాలు, పర్యవరణ పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎంఈవో, స్థానిక ఉపాధ్యాయులకు వివరించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

ప్రజాతీర్పును శిరసావహిస్తాం: చిన్నశ్రీను

విజయనగరం దాసన్నపేట: ఎన్నికల ఫలితాలు నిరాశపరిచాయని, ప్రజల తీర్పును శిరసావహిస్తామని వైసీపీ ఉత్తరాంధ్ర డిప్యూటీ రీజనల్ కో-ఆర్డినేటర్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల్లో గెలిచిన కూటమి అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. గెలిచిన అభ్యర్థులకు జడ్పీ తరుపున పూర్తి సహకారం అందిస్తామన్నారు. రాబోయే ఐదేళ్లు కూడా గెలిచిన అభ్యర్థులు తాము ఐదేళ్లల్లో ఏమైతే హామీలు నెరవేర్చారో అదే రీతిగా నెరవేర్చుతారన్న ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. రాబోయే కాలంలో ఉమ్మడి విజయనగరం జిల్లాలో నాయకులు, కార్యకర్తలకు ఎల్లవేళలలా అందుబాటులో వుంటామన్నారు. ప్రజా సమస్యలపై మీద ఎప్పటిలాగే పోరాటం చేస్తామన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం: కోండ్రు



కోండ్రుకు స్వాగతం పలుకుతున్న పార్టీ శ్రేణులు

రాజాం: రాజాం నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని టీడీపీ ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత మొదటిసారిగా రాజాం వచ్చిన సందర్భంగా నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అంబేడ్కర్ కూడలివద్ద ఘనస్వాగతం పలికారు. ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి కోండ్రు పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం శ్యాంపురం క్యాంపు కార్యాలయానికి చేరుకుని జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలకు అభివాదం చేశారు. పలువురు ప్రముఖులు కోండ్రుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విలేఖర్లతో మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చి, రాజాం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన



చిరుధాన్యాలను అందిస్తున్న సిబ్బంది

విజయనగరం రూరల్, జూన్ 5: మండలంలోని ద్వారపూడి గ్రామంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవ సాయం నవధాన్యాలు సాగు కార్యక్రమంలో భాగంగా జొన్న వలస ఆర్‌బీకే డీపీఎం ఆదేశా లతో ఆర్‌టీఎల్ ప్రకాష్, ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో పది రకాల విత్తనా లతో నవధాన్యాల కిట్లని రైతులకు అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు భయం వీడారు: కోళ్ల



కోళ్ల దంపతులను అభినందిస్తున్న దృశ్యం

లక్కవరపు కోట: రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు భయాన్ని వీడి స్వేచ్ఛగా కసితో ఓటు వేశారని ఎస్.కోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ల లలితకు మారి అన్నారు. బుధవా రం ఆమె నివాసం నేతలు, కార్యకర్తలు, అభి మానులతో నిండిపోయింది. లలితకుమారికి అభినందనలు చెప్పడానికి వచ్చిన వారితో ఎల్.కోట జనసంద్రమైంది. బాణసంచాలు, మందుగుండుతో సంబరాలు మిన్నంటాయి. వాహనాలతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. అనంతరం విలేఖర్లతో మాట్లాడిన ఆమె పలు విషయాలు వెల్లడించారు. భారీ మెజారిటీకి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కూటమి తరపున ధన్యవాదాలు తెలి పారు. విజయానికి కారకులైన నేతలు, కార్యకర్తలు, ఉద్యోగులు, యువకులు, మహిళలకు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాంప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు.

ప్రత్యేక అవసరాల పిల్లలు గుర్తింపు



దోసరిలో పిల్లలను గుర్తిస్తున్న ఎంఈవో

రాజాం: స్కూల్ ఎడ్యుకేషన్ కమిషన్, సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకుడు జిల్లా విద్యా శాఖ అధికారి ఆదేశాల మేరకు ఈనెల 1వ తేదీ నుంచి జూన్ 9 వరకు ప్రత్యేక అవసరాలుగల పిల్లల గుర్తింపు కార్యక్రమం చేపడుతున్నామని మండల విద్యాశాఖ అధికారి వై దుర్గారావు అన్నారు. ఈ సర్వేలో భాగంగా ఇంతవరకు వివి ధ గ్రామాల్లో 23 మంది పిల్లలను గుర్తించామ న్నారు. దివ్యాంగులైన చిన్నారులకు ప్రభుత్వం చాలా సదుపాయాలు కల్పిస్తుందని వాటిని సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి మండల కేంద్రంలో భవిత సెంటర్స్‌లో అన్ని స దుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ఎస్ హరిబాబు, ఎం శ్రీని వాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర ప్రజలు రామరాజ్యంలోకి అడుగుపెట్టారు



సుధారాజుకు శుభాకాంక్షలు చెబుతున్న సర్పంచ్‌లు,టీడీపీ

శృంగవరపుకోట రూరల్: ప్రజాకంతకుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని ప్రజలు భూస్థాపితం చేశారని ఇప్పుడు రాష్ట్ర ప్రజలు రామరాజ్యంలోకి అడుగుపెట్టారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఇందుకూరి సుధారాజు అన్నారు. టీడీపీ గెలుపు అనంతరం మండలంలోని పలు పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు టీడీపీ ముఖ్యనాయకులు సుధారాజును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సుధారాజు మాట్లాడుతూ మహిళలు, యువత, మేదావులు ఇలా అన్ని వర్గాలు కూటమికి పట్టం కట్టారన్నారు. ఎస్.కోట మేజర్ పంచాయతీ సర్పంచ్ గనివాడ సంతోష్‌కుమారి, గోపాలపల్లి సర్పంచ్ ఆడారి మహేశ్వరరావు, పలు గ్రామాల ఎంపీటీసీలు, టీడీపీ ముఖ్యనాయకులున్నారు.

కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్

● వండానిపేటలో విద్యుత్‌సరఫరా బంద్

రేగిడి, జూన్ 5: మండలంలో ఉంగరాడమెట్ట సబ్‌స్టేషన్ పరిధిలో వండానిపేట గ్రామాంలో త్రిఫేజ్ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయింది. ముందురోజున మంగళవారం పిడుగుపాటుకు ట్రాన్స్‌ఫార్మర్ పాడైనట్లు గ్రామస్థులు చెబుతున్నారు. దీంతో గ్రామంలో 250వరకు విద్యుత్‌సర్వీస్‌లు, వీధిదీపాలు నిలిచిపోయాయి. గత 24గంటలుగా కరంట్‌లేదని చెబుతున్నారు. బుధవారం సాయంత్రానికి కరంట్ లేకపోగా గ్రామస్తులు విలేఖర్లకు సమచారం అందించారు. గ్రామంలో రెండు ట్రాన్స్‌ఫార్మర్ ఉండగా, ఊర్లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు సమస్య తలెత్తినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. దీనిపై సంబంధిత ఏఈ హరిని ఆంధ్రజ్యోతి వివరణ కోరగా, ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయిన మాట వాస్తవమే అని, దీన్ని విజయనగరం నుంచి తెప్పించాల్సి ఉందని, ఈరోజు ఎంతరాత్రి అయినా కరంట్ సరఫరా ఇచ్చే విధంగా చర్యలు తీసుకొంటామని ఏఈ వెల్లడించారు.

జిల్లాలో భారీ వర్షం

వేపాడ: మండలంలో బుధవారం మధ్యాహ్నం 2గంటల కల్లా వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు చోటు చేసుకున్నాయి. మరో అర గంటలో ఉరుములు, మెరుపులతో భారీ గాలులతో కూడిన వర్షం ప్రారంభమవడంతో ఒక్కసారిగా రైతుల్లో భయాందోళన మొదలైంది. సుమారు గంటన్నర పడడంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడిందని చెప్పవచ్చును.

రేగిడి: మండలంలో బుధవారం ఉరుములు మెరుపులతో చిరుజల్లులు కురిశాయి. సాయంత్రం నుంచి మేఘావృతమై ఒక్కసారిగా వర్షం కురవటంతో వేస వితాపానికి ఉపశమనం లభించింది. సంకిలి, దేవుదళ, ఉప్పరనాయుడు వలస, చాటాయివలస, ఉంగరాడమెట్ట, తదితర గ్రామాల్లో వీచిన గాలులు, ఉరుములు, మెరుపులు గ్రామాల్లో కాస్త భీతిపుట్టించినా, ఎక్కడా ఎవరికి అపాయం లేకపోవటంతో ఆయా గ్రామాల్లో ఊపిరి పీల్చుకున్నారు. ● **రామభద్రపురం:** మండలంలో బుధవారం ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. గత కొన్ని రోజులుగా ఎండలతో మండిపోతున్న ప్రజలకు ఈ వర్షం కొంతమేర ఊరటనిచ్చింది. సాగునీటి కష్టాలతోపాటు సాగుపంటలకు కూడా ఈ వర్షం ఎంతో ఉపయోగపడుతుందని రైతులు సంబర పడుతున్నారు.

వర్షం పడిందంటే చెరు'వే'

రాజాంలోని ప్రధాన రహదారిలో అంబేడ్కర్ కూడలి నుంచి డొంకల మిల్లు వరకు రోడ్డు పూర్తిగా రూపు కోల్పోయింది. వర్షం పడితే రోడ్డు కాస్తా చెరువుగా మారుతోంది. బుధవారం పడిన వర్షానికి ప్రయాణికులు ఆ రోడ్డుపై అవస్థలు పడుతూ వెళ్లడం కనిపించింది. కొందరు గుంతల్లో చిక్కుకోవడంతో దుస్తుల రంగు మారిపోయింది. బురదమయం కావడంతో చాలా ఇబ్బంది పడ్డారు. వర్షం నీటితో గోతులన్నీ నిండిపోవ డంతో రోడ్డు ఏదో... గుంత లేదో గుర్తించడానికి అవకాశం లేదు. వాన పడినప్పుడల్లా ఆ రోడ్డులో ఇదే దుస్థితి. మరోవైపు రాజాం పట్టణంలో బుధవారం మధ్యాహ్నం ఈదురుగాలులతో భారీ వర్షం కురిసింది. పట్టణంలోని ప్రధాన రహదారులన్నీ జలమయం అయ్యాయి. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగునీరు రోడ్డుపై ప్రవహించింది.

\- రాజాం/ రూరల్



వరదమైన రోడ్డు



రోడ్డుపై వాహనదారుల పాట్లు

రసాయన ఎరువులకు దూరంగా ఉండాలి

● జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ షణ్ముఖరాజు



రైతులకు ప్రకృతి విధానాలపై అవగాహన కల్పిస్తున్న షణ్ముఖరాజు

గరుగుబిల్లి: రైతులు రసాయనిక ఎరువులకు దూరంగా ఉండాలని జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ పి.షణ్ముఖరాజు తెలిపారు. బుధవారం తోటపల్లి ప్రాంతంలో ప్రకృతి వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రకృతి విధానంలో అధిక దిగుబడులు సాధ్యమన్నారు. రసాయనఎరువులు వినియోగించడంతోఆర్థికంగా నష్టంతోపాటు ఆరోగ్య సమస్యలు ఉత్పన్నం అవుతాయని తెలిపారు. ఖరీఫ్‌కు సంబంధించి భూమి సారవంతంకోసం నవధాన్యాలను సాగు చేసుకోవాలన్నారు. రైతులు ఏడాది పాటు పంటలు సాగుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించుకున్నామన్నారు. జిల్లాలోని 15 మండలాల్లో ప్రకృతి వ్యవసాయాన్ని అధిక విస్తీర్ణంలో సాగుకు రైతులు చొరవ చూపుతున్నారన్నారు. కార్యక్రమంలో సిబ్బంది జి.అన్నపూర్ణతో పాటు పలువురు పాల్గొన్నారు.

మిగులు సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

మక్కువ: మండలంలోని ములక్కాయవలస ఆదర్శపాఠశాలలో 7,8,9 తరగతులకు సంబంధించి మిగిలిపోయిన సీట్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్.స్వర్ణలత ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల ఏడో తేదీలోగా దరఖాస్తులు నేరుగా పాఠశాలలో అందించాలని కోరారు. పదో తేదీన పరీక్షలను నిర్వహిస్తామని తెలిపారు. దరఖాస్తులు పాఠశాలలో అందుబాటులో ఉన్నాయని, విద్యార్థుల తల్లిదండ్రులు పై విషయాన్ని గమనించాలని కోరారు.

ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌నకు నలుగురి ఎంపిక

భామిని: భామిని ఏపీ ఆదర్శ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న నలుగురు విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.శివకుమార్ తెలిపారు. కె.జస్వంత్, కె.తస్వీర్, పి.అలేఖ్య, జి.భావ్యశ్రీ ఎంపికయ్యారని, వీరికి కేంద్ర ప్రభుత్వం ఏడాదికి రూ.12 వేలు చొప్పున నాలుగేళ్ల పాటు అందజేస్తుందని పేర్కొన్నారు.ఈ మనరకు విద్యార్థులను పలువురు అభినందించారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

భామిని:మండలంలో విద్యుత్‌సరఫరా అంతరాయం కలుగుతుండడంతో వినియోగదారులు అవస్థలకు గురవుతున్నారు. బుధవారం మధ్యాహ్నం మూడున్నర గంటలకు సీతంపేట, పాలకొండలో 33 కేవీ లైన్‌పై చెట్లు పడడంతో సరఫరా నిలిచిపోయిందని విద్యుత్‌సిబ్బంది తెలిపారు.రాత్రి 7.30 గంటల వరకు విద్యుత్ రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. సెల్ లైట్ల వెలుగులో వంటలకు ఏర్పాటు చేస్తున్నారు. సీతంపేట 33 కేవీ లైన్‌కు సరఫరా రాకపోతే సరుబుజ్జిలి, కొత్తూరు నుంచి సరఫరాకు ఏర్పాటు చేస్తున్నట్లు ట్రాన్స్‌కో అధికారులు చెబుతున్నారు.

తమ్ముడి హత్య కేసులో అన్న అరెస్టు

సీతానగరం: తమ్ముడు హత్యకు కారకుడైన అన్న రవీంద్ర కుమార్‌ను అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు సీతానగరం ఎస్ఐ రాజేష్ తెలిపారు. పెదబోగిల హడ్కో కాలనీకి చెందిన గుజ్జల రవీంద్ర కుమార్, హేమంత్‌ల మధ్య ఇంటిలో భద్రపరిచిన కలప విషయమై తగాదా జరిగిన విషయం విదితమే. కత్తెరతో గాయపరిచి హేమంత్ మృతికి కారకుడైన రవీంద్ర కుమార్‌ను సీఐ రవికుమార్ బొబ్బిలి కోర్టుకు తరలించినట్లు ఎస్ఐ రాజేష్ తెలిపారు.

కనకదుర్గమ్మకు జయకృష్ణ పూజలు

పాలకొండ:విజయవాడ కనకదుర్గమ్మతల్లిని పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ బుధవారం దర్శించుకున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన జయకృష్ణ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ప్రత్యేక పూజలను చేయించారు. జయకృష్ణతో పాటు నాయకులు కర్నేన అప్పలనాయుడు, పొదిలాపు కృష్ణమూర్తినాయుడు, వంజరాపు రమేష్ తదితరులు ఉన్నారు.



జయకృష్ణతో పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

పట్టుబడిన చైన్ స్నాచర్లు

● రాయగడ-పార్వతీపురం మార్గమధ్యలో దొంగతనాలు

●212 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం



వివరాలను వెల్లడిస్తున్న ఎస్పీ హరీష్

ఒడిశా

రాయగడ: రాయగడ-పార్వతీపురం మార్గమధ్యలో కొంతకాలంగా చైన్ స్నాచింగ్‌కు పాల్పడుతున్న దొంగలను శేషికల పోలీసులు పట్టుకున్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ హరీష్ బిసి విలేకరులతో మాట్లాడారు. ఎస్పీ కథనం మేరకు.. పార్వతీపురానికి చెందిన మీనక సూర్యకుమార్ (37) స్థానిక తుంబిగుడకు చెందిన సిద్దు మెలక (23)లు రాయగడ-పార్వతీపురం మార్గమధ్యలో నిర్మానుష్యప్రాంతంలో చైన్‌స్నాచింగ్‌కు పాల్పడుతున్నారు. వీరు ఆ మార్గంలో ద్విచక్రవాహనంపై వెళ్తున్న జంటలను టార్గెట్ చేసుకుంటున్నారు. వారి వెనుకనే వారు కూడా మోటారుసైకిల్‌పై ప్రయాణికుల వలే అనుమానం రాకుం డా వెళ్తున్నారు. అవకాశం చూసుకుని వాహనం వెనుక కూర్చొన్న మహిళల మెడ లో బంగారు గొలుసులను తెంచుకుని ఉడాయించేవారు. ఈ విధంగా వీరు ఏడెనిమిది మంది మహిళల మెడలో బంగారు ఆభరణాలు దోచుకుపోయారు. ఈ మేరకు శేషికల్ పోలీసుస్టేషన్‌లో పలువురు బాధితుల నుంచిఫిర్యాదులు అందడంతో ప్రత్యేకబృందాలను ఏర్పాటుచేసి నిందితులను అదుపులోకి తీసుకు న్నారు. దోచుకున్న బంగారు ఆభరణాలను విశాఖపట్నం ఎండాడ ప్రాంతానికి చెందిన పి.చంద్రశేఖర్‌కు విక్రయించే వారని తేలింది. కొనుగోలుదారుడును అదుపులోకి తీసుకుని నిందితుల నుంచి 212 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు నిందితులను కోర్టుకు తరలించారు.

పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత

రాయగడ: పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యతఅని, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు ముందుకు రావాలని వక్తలు పిలుపునిచ్చారు. రాయగడ ప్రేమ పహడ్ వద్ద పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని మహిళా వాకర్స్‌క్లబ్, వాకర్స్ క్లబ్ సభ్యులు మొక్కలు నాటడంతో పాటు పలువురికి పంపిణీచేశారు.ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ ప్రజలు సంపాదనపై పెడుతున్న శ్రద్ధ పర్యావరణంపై పెట్టడం లేదని, మానవ జీవితానికి ప్రాణవాయువు అందించే మొక్కలను కాపాడుకోకుంటే భావితరాలు వారు ప్రాణవాయువు కోసం బ్యాగులను వీపున మోయాల్సివస్తుందన్నారు. అలాంటి విపత్తురాకుండా పర్యావరణరక్షణ సామాజిక బాధ్యతగా స్వీకరించి విరివిగా మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో విశ్రాంత అధ్యాపకులు విద్యావేత్త దుష్మంత్‌కుమార్, కె.రజిత,కె.భారతి, విజయలక్ష్మి పాల్గొన్నారు.



మొక్కలు పంపిణీ చేస్తున్న వాకర్స్ సభ్యులు



గుమ్మలక్ష్మీపురం:జగదీశ్వరిని సత్కరిస్తున్న కూటమి నాయకులు



సాలూరు రూరల్: ఎమ్మెల్యే సంధ్యారాణిని అభినందిస్తున్న భంజ్‌దేవ్



భామిని: కేక్ కట్ చేస్తున్న నాయకులు

ఎమ్మెల్యేలకు అభినందనలు

● పార్టీ కార్యాలయాల్లో సందడి వాతావరణం ● జిల్లాలో కూటమి నాయకులు విజయోత్సవాలు

జిల్లాలో సార్వత్రిక ఎన్నికల్లో గెలుపొందిన ఎమ్మెల్యేలను కూటమి, ప్రజా సంఘాల నాయకులు బుధవారం కలిసి అభినందించారు. ఈ మేరకు జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు విజయోత్సవాలు నిర్వహించారు. దీంతో పాలకొండ, కురుపాం, సాలూరు, పార్వతీపురం కూటమి ఎమ్మెల్యేల ఇళ్లు, పార్టీ కార్యాలయాల్లో సందడి వాతావరణం నెలకొంది.

● **గుమ్మలక్ష్మీపురం:** పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి తెలిపారు. బుధవారం గుమ్మ లక్ష్మీపురంలోని జగదీశ్వరి ఇంటి వద్దకు కురుపాం, గరుగుబిల్లి, కొమరాడ మండలాల నుంచి వేలాది మంది నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి కలిశారు. ఎమ్మెల్యేగా అఖండ విజయం సాధించడంతో ఆమె ఇంటివ వద్ద పండగ వాతావరణం నెలకొంది. వచ్చిన ప్రతి ఒక్కరి జగదీశ్వరి ఆహ్వానిస్తున్నారు. తనను గెలిపించడంతో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. పలు గ్రామాల నుంచి వచ్చిన నాయకులు జగదీశ్వరిని సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి చర్యలు తీసుకుంటానని తెలిపారు.

●**కురుపాం:** కురుపాం ఎమ్మెల్యేగా జగదీశ్వరి గెలుపొందడంతో గుమ్మ లక్ష్మీపురంలో అరకు పార్లమెంట్ టీడీపీ మహిళావిభాగ ఉపాధ్యక్షు రాలు పువ్వల లావణ్య కలిసి అభినందించారు. కురుపాం నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు కూడా కలిశారు.

● **కొమరాడ:** కొమరాడ మండల టీడీపీ కన్వీనర్ ఉదయశేఖరపాత్రుడు ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి సుమారు 500 మంది కార్యకర్తలు ఎమ్మెల్యే జగదీశ్వరికి అభినందించారు. తమ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

● **భామిని:** పాలకొండ ఎమ్మెల్యేగా కూటమి తరపున నిమ్మక జయకృష్ణ గెలుపొందడంతో టీడీపీ, జనసేన అభిమానులు, నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేశారు. టీడీపీయేతరులు ఇక్కడ నాలుగు పర్యాయాలు గెలుపొందారు. ఈ నేపథ్యంలో కూటమి తరపున గెలుపొందడంతో నాయకులు సమావేశం నిర్వహించారు. రైతు, మండలంలోని సమస్యలు త్వరలోనే పరిష్కారమవుతాయని టీడీపీ నాయకులు పేర్కొన్నారు.

● **వీరఘట్టం:** టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు, నాయకులు సమష్టి కృషితో నిమ్మక జయకృష్ణకు ఎమ్మెల్యేగా గెలిపించలిగామని టీడీపీ మండలాధ్యక్షుడు ఉదయభాస్కర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈమేరకు విజ యానికిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

● **మక్కువ:**కూటమి సాలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మిడి సంధ్యారాణి గెలుపొందడంతోపాటు రాష్ట్రంలో కూటమి అధికారంలోకి రావడంతో మక్కువ టీడీపీ నాయకుడు మావుడి ప్రసాదరావు ఆధ్వర్యంలో స్థానిక బురడావీధిలో విజయోత్సవాలు బుధవారం నిర్వహించారు.

● **సాలూరు రూరల్:** సాలూరు ఎమ్మెల్యేగా ఎన్నికైన గుమ్మిడి సంధ్యా రాణికి అభినందించేందుకు సాలూరు అర్బన్,రూరల్, పాచిపెంట, మక్కు వ,మెంటాడ మండలాల నుంచి పార్టీ నేతలు,కార్యకర్తలు, అభిమా నులు తరలివచ్చారు. కాగా సంధ్యారాణిని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్పీభంజ్‌దేవ్ సాలూరులో అభినందించారు. ఆయన వెంట సాలూ రు పట్టణ టీడీపీ అధ్యక్షుడు నిమ్మాది తిరుపతిరావు తదితరులు ఉన్నారు.

●**పార్వతీపురం ఆంధ్రజ్యోతి:**ఎన్నికల్లో గెలవడం తనకు ఎంతో ఆనందం కలిగించిందని ఎమ్మెల్యేగా ఎన్నికైన టీడీపీ అభ్యర్థి బోనెల విజయచంద్ర తెలిపారు. పార్వతీ పురంలో బుధవారం ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. అలాగే వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన నియోజకవర్గ కూటమి కార్యకర్తలు, నాయకులు ఆయన్ను కలిసి అభినందించారు.

● **పాలకొండ:** నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే జయకృష్ణ ఆధ్వర్యంలో కృషి చేస్తామని టీడీపీ మండలాధ్యక్షుడు గండి రామినాయుడు తెలిపారు. బుధవారం మండలంలోని భాసూరు, చింతాడ, అన్నవరం, కొండాపురంలో పర్యటించారు. పాలకొండ నియోజకవర్గ జనసేన పార్టీకి చెందిన ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ గెలుపునకు సహకరించిన ప్రజలకు, కూటమి నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.



పాలకొండ: ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్న టీడీపీ మండలాధ్యక్షుడు గండి రామినాయుడు



మక్కువ: కేక్ కట్‌చేస్తున్న టీడీపీ నాయకులు ప్రసాదరావు



పార్వతీపురంలో కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర



గరుగుబిల్లి: తోటపల్లిలో మొక్కలు నాటడంపై అవగాహన కల్పిస్తున్న పారినాయుడు



మక్కువ: మొక్క నాటుతున్న నారాయణరావు

పర్యావరణాన్ని పరిరక్షించాలి

● మొక్కలు నాటడంతోపాటు ర్యాలీల నిర్వహణ

● జిల్లాలో ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం

పర్యావరణాన్ని పరిరక్షించాలని వక్తలు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లాలో ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం పురస్కరించుకుని ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాల్లో మొక్కలు నాటారు. పలుచోట్ల పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను తెలియజేస్తూ ర్యాలీలు నిర్వహించారు.

● **గరుగుబిల్లి:** పర్యావరణంతోనే మానవ మనుగడ సాధ్యమని రైతు సాధికారిక సంస్థ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ డి.పారినాయుడు తెలిపారు. తోటపల్లి ప్రాంతంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన కల్పించి, పలు రకాల మొక్కలను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వాతావరణంలో వస్తున్న మార్పులు కాలుష్యానికి నిదర్శనమన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రకృతిని నాశనం చేసే చర్యలు చేపట్టకూడదన్నారు. ప్లాస్టిక్ వాడకాలు పూర్తిగా విడిచిపెట్టాలన్నారు. కార్యక్రమంలో జట్టు ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రహరాజ్, సిలబస్ కన్సల్టెంట్ టి.శివాజీ, గోవిందరావు, మురళీమోహన్, సునీల్, ఎం.నూకంనాయుడు, సన్యాసిరావు, డి.వెంకటనాయుడు పాల్గొన్నారు.

● **మక్కువ:** పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని స్థానిక ఫారెస్ట్ సెక్షన్ అధికారి కె.నారాయణరావు తెలిపారు. మండలంలోని ఓడిసిల మెట్ట ఏఎన్ఆర్ పదిహెచ్ ప్లాంటేషన్‌లో 500 మొక్కలు, బాగుజోల ఫైవ్‌హెచ్ఏఎన్ఆర్ ప్లాంటేషన్‌లో రెండు వేల మొక్కలను నాటారు. ఈసందరంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమ పరిసరాల్లో మొక్కలను పెంచుకో వాలన్నారు. కాలుష్యాన్ని నివారించుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కార్యక్రమంలో బీట్ ఆఫీసర్లు రమణ, సతీష్, గణపతి, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు డ్యాన్స్ పోటీలు

పాలకొండ: పాలకొండ గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా డ్రాయింగ్ మాస్టార్ జి.మురళి ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్యాన్స్‌పోటీలను నిర్వహించారు. విజేతలకు శుక్రవారం బహుమతులు అందించనున్నట్లు గ్రంథాలయాధికారి గణేష్‌బాబు తెలిపారు.కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకుడు ఈశ్వర్, పాఠకులు పాల్గొన్నారు.



డ్యాన్స్ పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులు

రుణం ఉందని.. పింఛను ఇవ్వలే..



ఈ వృద్ధురాలి పేరు మరిసర్ల సోములమ్మ. స్వగ్రామం కోన. జూన్ నెలకు సంబంధించి సామాజిక పింఛను రూ.3 వేలు స్థానిక ఏపీజీవీబీలో జమైంది. అయితే పింఛన్ సొమ్ము తీసుకోవడానికి బుధవారం ఆ బ్యాంకుకు వెళ్లిన వృద్ధురాలికి నిరాశే ఎదురైంది. బ్యాంకులో వృద్ధురాలి పేరిట రుణం ఉన్న కారణంగా పింఛన్ ఇవ్వలేదు. దీంతో ఆమె లబోదిబోమంది. తన పేరిట కుటుంబ సభ్యులు బ్యాంకు రుణం తీసుకున్న మాట వాస్తవమేనని, అయితే పింఛన్‌పై ఆధారపడి బతుకున్న తనకు ఈ విధంగా ఇబ్బంది పెట్టడం తగదని ఆ వృద్ధురాలు వాపోతుంది. అధికారులు స్పందించి తనకు పింఛన్ సొమ్ము ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎంపీడీవో దేవకుమార్ ఫోన్‌లో బ్యాంకు అధికారితో మాట్లాడినా వినలేదు. దీంతో వృద్ధురాలు మండటెండలో ఇంటిబాట పట్టింది. అయితే ఇదంతా జరిగిన అరగంట తర్వాత బ్యాంకు మేనేజర్ శీనుబాబు బ్యాంకు మిత్రకు ఫోన్ చేసి పింఛను అమౌంట్ వరకే హోల్డ్ తొలగించినట్లు చెప్పారు. సీపీఎస్ సెంటర్‌లో వేలిముద్ర ఆధారంగా ఆ వృద్ధురాలు పింఛను తీసుకోవచ్చని చెప్పడం కొసమెరుపు.

\- మక్కువ

శ్యామలాంబ పండుగ నిర్వహణకు సహకరిస్తా

●సాలూరు ఎమ్మెల్యే సంధ్యారాణి

సాలూరు రూరల్: సాలూరు గ్రామదేవత శ్యామలాంబ పండుగ నిర్వహిస్తే పూర్తిగా సహకారమందిస్తానని సాలూరు ఎమ్మెల్యే గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. బుధవారం సాలూరులో కామాక్షి,శ్యామలాంబ తదితర ఆలయాల్లో పూజలు చేశారు. శ్యామలాంబ ఆలయంలో పెద్దలతో మాట్లాడారు. సాలూరు శ్యామలాంబ పండుగ వాస్తవానికి 2019లో అనివార్య కారణాలు వల్ల జరగలేదని, తర్వాత కరోనా వల్ల సాధ్యం కాలేదని చెప్పారు. కరోనా పరిస్థితులు చక్కబడిన సాలూరు పండుగ నిర్వహణపై ఎందుకు జాప్యం జరిగిందన్నారు. తాను నామినేషన్ వేసిన సందర్భంగా పండుగ నిర్వహణ చేయడానికి కృషి చేస్తానని హామీఇచ్చానని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నానని తెలిపారు.సాలూరులో పండుగ నిర్వహణకు పెద్దలు కమిటీ వేసి నిర్ణయిస్తే అందుకు పూర్తి సహకారాలందించడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పారు.

చంద్రబాబు దృష్టికి కురుపాం సమస్యలు

● టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్రదేవ్ .



మాట్లాడుతున్న వీరేష్ చంద్రదేవ్

కురుపాం: కురుపాం నియోజకవర్గంలో దీర్ఘకాలిక సమస్యలు ఇప్పటికే టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్రదేవ్ తెలిపారు. శతశాతం పరిష్కరించేందుకు హామి ఇచ్చారని చెప్పారు. బుధవారం కురుపాం కోటలో ఆయన విలేకరులతో మాట్లా డుతూ నియోజకవర్గంలో టీడీపీ తరపున ఎమ్మెల్యేగా తోయక జగదీశ్వరి విజయా నికి కృషి చేసిన నాయకులు, కార్యకర్తలు, అభిమనులు, ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు. నారా చంద్రబాబునాయుడు తనపై నమ్మకంతో ఆదేశించిన పని సమర్థ వంతంగా నిర్వహించి 23,500 ఓట్లు మెజార్టీతో ఎమ్మెల్యే జగదీశ్వరిని నాయకులు, కార్యకర్తలు,అభిమానులు సహకారంతో గెలిపించినట్లు చెప్పారు. . ఇకపై ఎమ్మెల్యే జగదీశ్వరితో కలిసి నియోజకవర్గ అభివృద్ధి చేయడమే ఏకైక లక్ష్యమని తెలిపారు.

అభివృద్ధికి శాయశక్తులా కృషి

● టీడీపీ మండలాధ్యక్షుడు అక్కేన మధుసూదనరావు



మాట్లాడుతున్న మధుసూదనరావు

గరుగుబిల్లి:కూటమి అభ్యర్థులు గెలుపొందడంతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని టీడీపీ మండలాధ్యక్షుడు అక్కేన మధుసూదనరావు తెలి పారు.కూటమి ప్రతినిధులు సహకారంతో అభివృద్ధికి సాయశక్తులా కృషి చేస్తామని చెప్పారు. బుధవారం ఉల్లిభద్ర సముదాయంలో టీడీపీ రాష్ట్ర బీసీసెల్ అధికార ప్రతినిధి మర్రాపు పురుషోత్తంనాయుడు, బీసీ సెల్ కార్యదర్శి మరడాన తవిటినాయుడు, అరకు పార్లమెంట్ బీసీసెల్ ప్రతినిధి, సంతోషపురం సర్పంచ్ అంబటి రాంబాబు, ముదిలి బాబు విజయవాంకుశం, రావివలసఎంపీటీసీ సభ్యులు కోటభరత్‌కుమార్, మరడాన నారాయణస్వామి విలేకరులతో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం అనుసరించిన విధానాలతో ప్రజలు విసుగు చెందారన్నారు. ఐదేళ్లు బటన్ నొక్కుడుకే పరిమితమైన జగన్‌రెడ్డిని ప్రజలు బటన్‌తో తిరిగి బుద్ధి చెప్పారన్నారు. కురుపాం నియోజకవర్గం ఎమ్మెల్యేగా తోయక జగదీశ్వరిని ప్రజలు గౌరవించి అత్యధిక మెజార్టీతో గెలిపించారన్నారు. మన్యం జిల్లాలో అభ్యర్థులు గెలుపు ప్రజా విజయమేనన్నారు.

ఎన్నికల సిబ్బందికి అభినందన



ఎన్నికల సిబ్బందితో మాట్లాడుతున్న శుభం బన్సల్

పాలకొండ:పార్వతీపురంలోని ఉల్లిభద్ర సమీపంలోని ఎన్నికల కౌంటింగ్ కేంద్రం వద్ద ఉద్యాన కళాశాల మైదానంలో ఎన్నికల సిబ్బందిని పాలకొండ నియోజకవర్గ ఎన్నికల అధికారి, ఐటీడీఏ పీవో శుభం బన్సల్ బుధవారం అభినందించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు నిర్వహించడంతో పాలకొండ నియోజకవర్గ ప్రజలు, అధికారులకు, ఎన్నికల్లో పాల్గొన్న సిబ్బందికి, మీడియా సిబ్బందికి కూడా అభినందనలు తెలిపారు.

లోకేశ్‌ను కలిసిన కోలా

కురుపాం: టీడీపీ యువ నాయకుడు నారా లోకేష్‌ను తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కోలా రంజిత్‌కుమార్ బుధవారం ఉండవల్లిలో కలిసి అభినందించారు.గతంలో యువగళం, శంఖారావం కార్యక్ర మంలో కోఆర్డినేషన్ టీములో లోకేష్ బాబు వెనుక రంజిత్ కుమార్ పాల్గొన్న విషయం విదితమే.అలాగే కురుపాం నియోజకవర్గం నుంచి పలువురు టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొని అభినందించారు.

జనసేన నాయకుల కృషి మరువలేనిది

●పార్టీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు గర్భాన సత్తిబాబు

పాలకొండ: పాలకొండ నియోజకవర్గ జనసేన అభ్యర్థి నిమ్మక జయకృష్ణ గెలుపునకు పార్టీ నాయకుల కృషి మరువలేనిదని పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షుడు గర్భాన సత్తిబాబు తెలిపారు. బుధవారం పాలకొండ జనసేన కార్యాలయంలో సత్తిబాబును నియోజకవర్గంలోని నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు కలిశారు.ఈసందర్భంగా జయకృష్ణ గెలుపునకు కృషిచేసిన నాలుగు మండలాల జనసేన శ్రేణులను అభినందించారు. పవన్‌కల్యాణ్ ఆశయాలు, ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపరు. అనంతరం సత్తిబాబును సత్కరించారు.



సత్తిబాబును అభినందిస్తున్న జనసేన శ్రేణులు